




# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం | 9 | అక్టోబర్ | 2023 | పేజీలు : 6


# మహిళా సాధికారతకు పెద్దపీట


**మహిళలకు శిక్షణ స్వయం ఉపాధి అవకాశాలు**

**రాష్ట్రంలోనే సిద్దిపేటలో తొలి మహిళా సమైక్య భవనం**

**నేడు ప్రారంభించనున్న మంత్రి హరీష్‌రావు**



సిద్దిపేట, అక్టోబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వస్తుంది. ముఖ్యంగా ఏ కొత్త కార్యక్రమమైనా అది రాష్ట్రంలో తొలిసారిగా సిద్దిపేటలోనే పురుడు పోసుకుంటుందన్న విషయం అందరికీ విధితమే. అందులో భాగంగా కొంతకాలం క్రితం మంత్రి ప్రత్యేక చొరవతో మహిళల ఆరోగ్య సంరక్షణకై ప్రవేశ పెట్టిన ఋ తుప్రేమ కార్యక్రమం సిద్దిపేట జిల్లాను ఇతర జిల్లా ల్లో ఆయా ప్రజాప్రతినిధులు ఆద ర్శంగా తీసు కొని తమ ప్రాంతాల్లో అమలు చేయడంతో పాటు కరాణటక వంటి రాష్ట్రా ల్లోనూ అమలు చేశారు. అదే స్ఫూర్తితో మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళా సాధికారత దిశగా మహిళలకు శిక్షణ ఇప్పించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మంత్రి ప్రత్యేక కార్యక్ర మానికి నేడు సిద్దిపేట లో శ్రీకారం చుట్ట నున్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లిలో రూ. 4 కోట్లతో జిల్లా మహిళా సమైక్య భవనం, మహిళా ప్రాంగణం, రిసో ర్స్ సెంటర్లను మంత్రి హరీష్‌రావు నేడు ప్రారం భించనున్నారు. ఈ కేంద్రాలను దుర్గాబాయి మహి ళా శిశు వికాస కేంద్రాలుగా పిలుస్తూ మహిళల్లోని గొప్పతనం, ధైర్యం, మహిళలకు తమ కాళ్ల మీద తాము నిలబడేలా తమ మీద తమకు విశ్వాసం కల్పించనున్నా రు. ఈ కేంద్రం ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మహిళలకు వారి ఆర్ధిక సాధికారత కు శిక్షణ ఇవ్వను న్నారు. అదేవిధంగా ఐసిడిఎస్ కార్యకర్తలు కౌమారద శలో ఉన్న బాలికలు, అంగన్‌వాడి ఉపాధ్యా యులు, సహాయకులకు కూడా శిక్షణ అందించనున్నారు. జిల్లా లోని మహిళా సమైక్య సంఘాల వారికి మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో రూ. 4 కోట్లతో అద్భు తమైన జిల్లా సమైక్య భవనం నిర్మాణం కానుంది. కాగా రాష్ట్రంలోనే మహిళా సాధికారత కోసం ఏర్పాటు కానున్న తొలి మహిళా భవనంగా సిద్దిపేట ఖ్యాతి గాంచనుంది. అదేవిధంగా మిట్టపల్లి గ్రామ పరిధిలో రూ. 50 లక్షలతో నిర్మించిన రిసోర్స్ సెంటర ద్వారా నిరాశ్రయులైన, వితంతువు, కౌమారదశలోని విద్యావంతులైన నిరుద్యోగ మహిళలకు, వారి ఆర్ధిక సాధికారతకు శిక్షణ అందించనున్నారు. టిఎస్‌డబ్ల్యూడిసి వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను కూడా నిర్వహించనుంది. త్వరలోనే ప్రాంగణం పనులు ప్రారంభం చేపట్టి అందుబాటులోకి తీసుకువచ్చి మహిళలకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.




# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్**



సంగారెడ్డి, అక్టోబర్ 08, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ కృషితో శ్రీలంక నుండి సింగపూర్ కాలనీలాగ తీర్చిది ద్దుకుంటున్నామని 32వ వార్డు కౌన్సిలర్ నాయికోటి రామ ప్ప అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 32వ వార్డులో కౌన్సి లర్ రామప్ప ఆధ్వర్యంలో రూ. 60 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్ర భాకర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితో శ్రీలంక నుండి సింగపూర్ కాలనీల మాదిరిగా తీర్చిదిద్దుకంటున్నామని, గతంలో సమ స్యల తీవ్రతకు కాలనీని విడిచిపెట్టి వెళ్లాలనుకున్నారు కానీ ఇప్పుడు చింతా ప్రభాకర్ కృషితో కాలనీ అభివృద్ధి చెంది కాలనీలోకి రావడానికి పోటీ పడుతున్నారన్నారు. ఇంత అభి వృద్ధికి సహకరించిన మంత్రి హరీష్‌రావు, చింతా ప్రభాకర్, మాజీ సిడిసి ఛైర్మన్ విజేందర్‌రెడ్డిలకు మిగతా 2లో..

# డాక్టర్లుగా మారిన నర్సులు

**-వచ్చిరాని వైద్యంతో నవజాత శిశువు మృతి**

**-బోరున విలపించిన కుటుంబీకులు**

దుబ్బాక, అక్టోబర్ 08, మనం న్యూస్ః ప్రభుత్వాసుపత్రిలో ప్రసవం కోసం వచ్చిన గర్భిణీకి నర్సులే డాక్టర్లుగా మారి వచ్చి రాని వైద్యంతో ప్రసవం చేసి నవజాత ఆడ శిశువు మృతికి కారణమైన ఘటన దుబాబక వంద పడకల ఆసుపత్రిలో ఆదివారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్‌కు చెందిన నవనీత అనే మహిళకు పురిటినొప్పులు రావడంతో మొదటి కాన్పు నిమిత్తం శనివారం ఉదయం దుబ్బాక వంద పడకల ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్‌గానీ, ఇతర వైద్యులు గానీ ఎవరు లేకపోవడంతో ఉదయం నుండి రాత్రి వరకు ఇంజెక్షన్‌లతో కాలయాపన చేస్తూ పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళకు రాత్రి 11 గంటలకు ఇద్దరు సాటఫ్ నర్సులు ప్రసవం చేశారు. అనంతరం పుట్టిన ఆడ శిశువు మృతి చెందిందని స్టాఫ్ నర్సులు చెప్పడంతో, ఏ విధంగా జరగిందని కుటంబ సభ్యులు ప్రశించగా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటిపర్యంతమ య్యారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే నవజాత శిశువు మృతి చెందిందని, వెంటనే అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నవజాత శిశువు మృతికి వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ నవనీత



భర్త స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

## ఆసుపత్రి సూపరిండెంట్ వివరణ

నవజాత శిశువు మృతి పట్ల ఆసుపత్రి సూపరిండెంట్ డా. హేమరాజ్‌సింగ్ మాట్లాడుతూ ఆసుపత్రిలో శనివారం గైనకాలజిస్ట్ అందుబాటులో లేకపోవడంతో డ్యూటీ డాక్టర్ నారాయణతోపాటు ఐదుగురు స్టాఫ్ నర్సులు విధుల్లో ఉన్నారు. వారి ఆధ్వర్యంలో రాత్రి గర్భిణీకి సాధారణ ప్రసవం ద్వారా





జన్మించిన ఆడ శిశువు 15 నిమిషాలకు మృతి చెందింది. గర్భిణీకి స్కానింగ్ చేసిన సమయంలో గర్భంలో ఉన్న శిశువు మెడకు బొడ్డు తాడు రెండు వరుసలతో చుట్టుకొని ఉందనే విషయాన్ని స్కానింగ్ రిపోర్ట్‌లో ఎక్కడా నమోదు చేయకపోవడంతో వైద్య సిబ్బంది సాధారణ ప్రసవం చేశారు. శిశువు మెడకు బొడ్డు తాడు రెండు వరుసలుగా చుట్టుకొని ఉండడంతో ఊపిరాడక శిశువు మృతి చెంది ఉండవచ్చు. శిశువు జన్మించిన అనంతరం బ్రతికించేందుకు తమ వైద్య సిబ్బంది చాలా కృషి చేశారని, ఇందులో వారి నిర్లక్ష్యం ఏమీ లేదు. శిశువు మృతదేహానికి శవ పరీక్ష కూడా నిర్వహించామని, రిపోర్టు వచ్చిన తర్వాత సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మొదటి పేజీ తరువాయి..

కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషితో కాలనీలోని సమస్యలు దూరమయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మందుల వరలక్ష్మి, గెజిటెడ్ సంఘం జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు గుండు సత్యనారాయణ, జెడ్పిటిసి కొండల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు లాడె మల్లేశం, శ్రీనివాస్, కొత్తపల్లి శ్రీకాంత్, బిఆర్ఎస్ యువ నాయకుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## ఉచిత క్యాన్సర్ గుండె వైద్య శిభిరం



సంగారెడ్డి, అక్టోబర్ 08, మనం న్యూస్: ప్రజలకు సేవలను అందించడంలో లయన్స్ క్లబ్‌లు ముందుంటాయని టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి జూబ్లీహిల్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఆదివారం ఉచిత క్యాన్సర్, గుండె వ్యాధుల నివారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలకు సేవలను అందించడంలో లయన్స్ క్లబ్‌లు ముందుంటాయని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలన్నారు. ఈ క్యాన్సర్, గుండె వ్యాధుల నివారణ వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆపదలో ఆదుకునే నాయకుడు సీఎం కేసీఆర్
### బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్



సదాశివపేట, అక్టోబర్ 08, మనం న్యూస్: ఆపదలో ఆదుకునే నాయకుడు సీఎం కేసీఆర్ అని బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్ అన్నారు. సదాశివపేట క్యాంప్ కార్యాలయంలో టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదపదలో ఆదుకునే మనసున్న వ్యక్తి సీఎం కేసీఆర్ అని, పేద బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఇలాంటి నాయకుడు దేశంలో ఎక్కడా లేదని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం సీఎం కేసీఆర్‌కే సాధ్యమవుతుందన్నారు. నేడు 31 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిల మల్లన్న, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, చౌదరి ప్రకాష్, గుండు రవి, కో ఆప్షన్ మెంబర్ కలీం, పటేల్, నాయకులు మోబిన్, నసీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘ భవనాలు ఆత్మగౌరవాలకు ప్రతీక



### గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, అక్టోబర్ 08, మనం న్యూస్: కుల సంఘ భవనాలు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలంలోని అనంతరావుపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న బిసి కమ్యూనిటీ భవన్‌కు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెండె మధుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల సంఘ ఆత్మగౌరవ భవనాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కుల సంఘాలలోని ఇరుపేదలకు సంఘ భవనాలు శుభకార్యాలతోపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగపడుతాయన్నారు. ప్రతి కుల సంఘాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని కమ్యూనిటీ హాల్‌లతోపాటు సంఘ భవనాల నిర్మాణానికి కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల కృషితో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలోని గ్రామాలన్నింటినీ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతూ జాతీయ స్థాయి అవార్డులను కైవసం చేసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు, తర్వాత జరిగిన అభివృద్ధి మన కళ్ల ముందు కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి మహేందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, డైరెక్టర్ రామస్వామి, రజనీకాంత్, బిసి సంఘం నాయకులు కొమురయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు శివకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి యువకులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు



గజ్వేల్, అక్టోబర్ 08, మనం న్యూస్: విద్యార్థులు, యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు అన్నారు. ఆదివారం రోజున మండల పరిధిలోని సింగాటం గ్రామంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు తాటికొండ మధుసూదన్‌రెడ్డితో కలిసి స్పోర్ట్స్ మెటీరియల్స్ అందజేశారు.ఈ సందర్భంగా బెండె మధు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను, యువకులను క్రీడారంగంలో రాణించాలనే ఉద్దేశంతో అన్ని గ్రామ పంచాయతీలకు స్పోర్ట్స్ కిట్‌లను ఉచితంగా అందిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉన్నారని, సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రిగా నిలబెట్టనున్నారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ ఆటవస్తువులను అందించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తామంతా బిఆర్ఎస్‌కు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ పార్టీ అధ్యక్షులు తోకల బుచ్చిరెడ్డి, సెక్రటరీ నరేష్ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ బాల్‌రాజు గౌడ్, వార్డు సభ్యులు జి. దయాకర్ రెడ్డి, డి. స్వామి, కె. నరేష్ గౌడ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## 18 ఏళ్లు నిండి యువతీ యువకులకు లైసెన్స్‌ల పంపిణీ

### బిఆర్ఎస్ నాయకులు చింతా సాయినాథ్

సదాశివపేట, అక్టోబర్ 08, మనం న్యూస్: 18 ఏండ్లు నిండిన యువతీ యువకులకు లైసెన్స్‌లు అందించడం నిరంతర ప్రక్రియగా సాగుతుందని బిఆర్ఎస్ నాయకులు చింతా సాయినాథ్ అన్నారు. సదాశివపేట మండలంలోని 15 గ్రామాల్లో టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు చింతా ప్రభాకర్ తనయుడు సాయినాథ్ లెర్నింగ్ లైసెన్స్‌లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతా ప్రభాకర్ ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండే మనిషి అని, ప్రజల కోసం తాపత్రయ పడే మనిషి అన్నారు. అందులో భాగంగానే ఉచిత లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్‌లను సొంత డబ్బులతో ఇస్తున్నారన్నారు. ఈ ప్రక్రియ ఇంతటితో ఆగకుండా ఎప్పుడూ 18 ఏండ్లు నిండిన యువతీ యువకులకు ఇకముందు కూడా అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం మొత్తం సుమారు 18 వేలకు పైగా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇంతవరకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అరీఫొద్దీన్, ఎంపిటిసిలు సత్యనారాయణ, సునీత సుధాకర్, అల్లం లలిత, సంతోష్ గౌడ్, సర్పంచ్‌లు, విజయలక్ష్మి భాను, ప్రకాష్, శ్రీహరి, నరేష్ గౌడ్, సలావుద్దీన్, శేఖర్, నాగేష్, సొసైటీ వైస్ ఛైర్మన్ పాండు నాయక్, ఏఎంసి డైరెక్టర్లు కరుణాకర్, ఆరిఫ్, మాజీ ఎంపిటిసిలు శివకుమార్, మానయ్య, మాజీ సర్పంచ్ చంద్రన్న, మాణిక్, నాయకులు యాదా గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కోటిలింగాల దేవాలయంలో ఘనంగా మేరా మిట్టీ మేరా దేశ్

### బీజేపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి

తొగుట, అక్టోబర్ 08, మనం న్యూస్ః భారత ప్రధానిమోదీ తలపెట్టిన మేరా మట్టి మేరా దేశ్ కలశం పూజా కార్యక్రమాన్ని తొగుట మండలంలోని రాంపూర్ కోటిలింగాల దేవాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు బీజేపి జిల్లాప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రధాని పిలుపు మేరకు మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని భారా సాంస్కృతిక శాఖ, కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేరకు రాంపూర్ కోటి లింగాల దేవాలయంలో నిర్వహించినట్లు తెలిపారు. దేశం కోసం పని చేసి అమరులైన వారి జ్ఞాపకార్థం నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమృత వారోత్సవాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ





పంచాయతీ నుండి మట్టి సేకరించడం జరుగుతుందన్నారు. పూజలు చేసిన అనంతరం జిల్లా కేంద్రానికి పంపడం జరుగుతుందని, అక్కడి నుండి ఢిల్లీకి పంపి అక్కడ ఏర్పాటు చేసిన అమృత వాటిక సిటీలో స్వాతంత్ర్య సమరయోధులకు గుర్తుగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ఉప సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, బీజేపి మండల ప్రధాన కార్యదర్శి పరమేష్, నరసింహారెడ్డి, బీజేవైయం మండల అధ్యక్షులు కళ్యాణ్‌దాస్, ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు సిద్దల రాజశేఖర్, ఎస్సీ మోర్చ అధ్యక్షులు బెజుగామ ఆంజనేయులు, రాజు, సత్యం, గోపాల్‌రెడ్డి, మహేష్, బాలయ్య, శ్రీనివాస్, సాగర్, నరేందర్, బాలరాజు, ప్రవీణ్, మురళి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమంత్రికి ఆశా వర్కర్ల సమ్మె కనబడడం లేదా

### బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి

తొగుట, అక్టోబర్ 08, మనం న్యూస్ః తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై సమ్మె చేస్తున్న ఆశా వర్కర్ల సమ్మె ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు కనబడడం లేదా అని జిల్లా బీజేపి ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి ప్రశ్నించారు. తొగుట మండలంలో 14 రోజులుగా కొనసాగుతున్న ఆశా వర్కర్ల సమ్మెకు బీజేపి మండల శాఖ తరుపున బీజేపి ప్రధాన కార్యదర్శి విభీషణ్‌రెడ్డి ఆదివారం మద్ధతు తెలిపి మాట్లాడారు. ప్రతి గ్రామంలో పొద్దున లేచినప్పటి నుండి ప్రజలకు అనేక సేవలందిస్తున్న ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్‌లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఆశాల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం గ్రామాల్లో ఆశా వర్కర్లతో అనేక సేవలు, శక్తికి మించిన పనులను చేయించుకుంటూ వారి సేవలను వాడుకుంటున్నారన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. మంత్రి హరీష్‌రావు వెంటనే ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వంతో చర్చించి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ఉప సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, బీజేపి మండల ప్రధాన కార్యదర్శి పరమేష్,



నరసింహారెడ్డి, బీజేవైయం మండల అధ్యక్షులు కళ్యాణ్‌దాస్, ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు సిద్ధల రాజశేఖర్, ఎస్సీ మోర్చ అధ్యక్షులు బెజుగామ ఆంజనేయులు, రాజు,స త్యం, గోపాల్‌రెడ్డి, మహేష్, బాలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ సభకు భారీగా తరలిన శ్రేణులు

కొమురవెల్లి, అక్టోబర్ 08, మనం న్యూస్ః మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘాల నాయకులు సభ్యులు ఆదివారం భారీ ఎత్తున సభకు బయల్దేరారు. సికింద్రాబాద్‌లో నిర్వహించే ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తేలు ఇస్తారి, మండల అధ్యక్షులు గొల్లపల్లి కిష్టయ్యల ఆధ్వర్యంలో మండలంలోని ఐనాపూర్, కొమురవెల్లి, పోసాన్‌పల్లి, తపాస్‌పల్లి, గురువన్నపేట, గౌరాయపల్లి, రామ్‌సాగర్, కిష్టంపేట గ్రామాల ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో శ్రేణులు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తేలు శ్రీనివాస్, సార్ల కిష్టయ్య, మేడికుంట శ్రీనివాస్, డి. మల్లయ్య, రమేష్, మల్లం బాలయ్య, దండు నర్సింలు, తేలు పెద్దులు, తేలు బాలయ్య, ఉల్లంపల్లి సాయిలు, మల్లం కిష్టయ్య, చింతల కనకయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు

### సాంకేతికత సాయంతో అప్పగించిన చేర్యాల ఎస్ఐ

చేర్యాల, అక్టోబర్ 08, మనం న్యూస్ః చేర్యాల పట్టణానికి చెందిన గంద్ర సుజన్ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ టెక్నాలజీతో చేర్యాల ఎస్ఐ భాస్కర్‌రెడ్డి ఆ ఫోన్‌ను ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి బ్లాక్ చేసి వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోగా వెబ్‌సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం సేకరించారు. అనంతరం ఫోన్ దొరికిన వ్యక్తి నుండి ఆ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని పోగొట్టుకున్న బాధితునికి అప్పగించారు.

# ముదిరాజ్‌ల హక్కులు దక్కించుకోవాలి

### సభకు భారీగా తరలిన తుక్కాపూర్ ముదిరాజ్ సభ్యులు



తొగుట, అక్టోబర్ 08, మనం న్యూస్ః సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ముదిరాజ్ ఆత్మగౌరవ ఐక్య వేదిక సభ హలో ముదిరాజ్ ఛలో సికింద్రాబాద్ సభకు తొగుట మండలం తుక్కాపూర్ గ్రామ ముదిరాజ్ సభ్యులు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. ముదిరాజ్ కులస్తులకు న్యాయంగా దక్కాల్సిన హక్కులను సాధించుకోవడానికి పోరాటం కొనసాగుతుందన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో తమకు సరైన న్యాయం జరగడం లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్‌ల సాధనకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. జనాభా ప్రాతిపదికన అన్ని పార్టీలు మనల్ని గుర్తించి చట్ట సభలో న్యాయం జరిగే వరకు పోరాడుదామని కోరారు. సభకు వెళ్లిన వారిలో బోయిని బాల్‌రాజు, చిక్కుడు రాజు, బి. యాదయ్య తదితరులు ఉన్నారు.


### బంద్‌కు సహకరించాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు వినతి



చేర్యాల, అక్టోబర్ 08, మనం న్యూస్ః చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై ఈనెల 11న జరిగే బంద్‌కు వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరుతూ ఆదివారం జేఏసి నాయకులు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి బద్దిపడగ నర్సింహారెడ్డి, కోశాధికారి చిన్నారపు రమేష్‌లకు వినతిపత్రం అందించారు. ఈస ందర్భంగా జేఏసి ఛైర్మన్ డా. పరమేశ్వర్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల కోరికను జేఏసి చేస్తున్న ఉద్యమంలో భాగంగా వినిపిస్తూ 11న చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి , దూల్మిట్ట మండలాల బంద్‌కు వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా సహకరించి సంపూర్ణంగా బంద్‌లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి కో ఛైర్మన్ పూర్మ ఆగం రెడ్డి, మండల కన్వీనర్ బొమ్మగాని అంజయ్య గౌడ్, పట్టణ కన్వీనర్ తాడెం ప్రశాంత్, బిజ్జ రాము, మిట్టపల్లి నారాయణరెడ్డి, బండి సుదర్శన్, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




## మల్లన్న దేవాలయంలో భద్రత దృష్ట్యా సెన్సార్ అలారంల ఏర్పాటు




కొమురవెల్లి, అక్టోబర్ 08, మనం న్యూస్ః మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలోని ఆలయ అధికారి కార్యాలయంలో భద్రతా చర్యలలో భాగంగా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు సెన్సార్ అలారం యంత్రాన్ని ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజుల క్రితం ఆలయ కార్యాలయంలో సిసి కెమెరాలు, స్టోరేజ్ పుటేజీలను టివిలను కొంతమంది ధ్వంసం చేసిన విఝయం విధితమే. కూతవేటు దూరంలో ఉన్న కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌కు దేవాలయ ప్రాంగణానికి ఇవన్నీ జరిగినా కూడా పోలీసు వారికి ఎలాంటి సైరన్ మోగకపోవడంతో ఆలయ అధికారులతో పాటు పోలీస్ వారు కూడా గుర్తించలేకపోయారు. దీంతో భద్రత చర్యల్లో భాగంగా సెన్సార్ సిస్టం అలారం ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## దళిత జర్నలిస్టులకు దళితబంధు అందించాలి



దుబ్బాక టౌన్, అక్టోబర్ 08, మనం న్యూస్ః అర్హులైన దళిత జర్నలిస్టులకు దళితబంధు ఇవ్వాలని దుబ్బాక నియోజకవర్గ దళిత జర్నలిస్టులు డిమాండ్ చేశారు. దుబ్బాక పట్టణంలో నియోజకవర్గ దళిత జర్నలిస్టులు సమావేశమై మాట్లాడారు. గత నాలుగు నెలలు గా దుబ్బాక నియోజకవర్గంలో దళిత జర్నలిస్టులకు దళితబంధు ఇస్తామని చెప్పి తీరా సమయానికి ఎన్నికల తర్వాత ఇస్తామని పాలకులు సమయాన్ని దాటవేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇచ్చేందుకు పేర్లు నమోదు చేసుకున్నారని, దుబ్బాక నియోజకవర్గంలో మాత్రం ఇప్పుడు ఇచ్చే యోచనలో లేరని విమర్శించారు. దుబ్బాక నియోజకవర్గ దళిత జర్నలిస్టులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. నిత్యం వార్తలు రాసే జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పిస్తున్న దళితబంధులో అవకాశం ఇవ్వాలని పాలకులను కోరితే పార్టీ కార్యకర్తలు అలిగేషన్ చేస్తారని, ఎన్నికల ముందు ఇస్తే ఇబ్బంది అవుతుందని చెప్పుకొస్తున్నారన్నారు. ఎప్పుడు అడిగినా ఇస్తామని చెప్పిన నాయకులు ఇప్పుడు మాట మార్చడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మాకు దళితబంధు వచ్చినా ఇవ్వకపోయినా దళిత జర్నలిస్టులందరం ఏకమై వచ్చే ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బాలనర్సయ్య, పుట్టరాజు, ఎల్లం, మహేష్, కుంభాల రవి, అస్కరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌కు రెడ్డిల ఝలక్

**- ఏఎమ్‌సి చైర్మన్ బీసీలకు కేటాయింపుతో అసంతృప్తి**

**- భగ్గుమన్న విభేధాలు... మూకుమ్మడి రాజీనామాలు**



కోహెడ,అక్టోబర్ 8,(మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించారు. ఎవరికి నచ్చిన మార్గంలో వారు ఉద్యమాలకు దిగారు. రాష్ట్రం సిద్ధించాక పార్టీ జెండా పట్టారు. గులాబీ కండువా కప్పుకున్నారు. ప్రజాసేవ చేసేందుకు సిద్ధమయ్యారు. కానీ పదవులు వారికి అందని ద్రాక్షలా మారాయి. కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రిజర్వేషన్ జనరల్ మహిళ ఉండటంతో ఈ సారైనా రెడ్డిలకు కేటాయించాలని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను రెడ్డి నాయకులు పలుమార్లు కోరారు. మండలంలో ఇటీవల ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పర్యటనకు రెడ్డి నాయకులంతా దూరం ఉన్నారు. దీంతో మరో సారి రెడ్డి నాయకులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే సతీశ్ కుమార్ రెడ్డి నాయకులకే వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని అప్పగిస్తానాని హామీ ఇచ్చారు. కానీ చైర్మన్ పదవిని బీసీ నాయకులకు అప్పగించడంతో రెడ్డి నాయకులందరు అలిగారు. వెంటనే ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ రెడ్డిలకు మండల అధ్యక్ష పదవి ఇస్తానంటూ చెప్పినట్లు సమాచారం. గత వారం రోజులుగా ఎటువంటి పదవిని రెడ్డిలకు ఇవ్వకపోవడంతో ఆదివారం రెడ్డి నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించుకున్నారు. మండలంలో బీఆర్‌ఎస్ పార్టీలో రెడ్డిలకు జరుగుతున్న అవమానాలకు మండలంలో అత్యధికంగా ఉన్న రెడ్డిలను పార్టీ గుర్తించకపోవడంతో మూకుమ్మడిగా రాజీనామాలు చేయాలని నిర్ణయించుకున్నారు. రాజీనామ చేసిన వారిలో వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, చెంచల్ చెర్వుపల్లి సర్పంచ్ భీంరెడ్డి సత్యవతి-రాజిరెడ్డి, గుండారెడ్డిపల్లి సర్పంచ్ ఓరుగంటి అశోక్‌రెడ్డి, వింజపల్లి గ్రామ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, రామచంద్రాపూర్ గ్రామ సర్పంచ్ నోముల పద్మ-కొండల్‌రెడ్డి, విజయనగర కాలనీ సర్పంచ్ మెట్టు రాజేందర్‌రెడ్డి, పరివేద గ్రామ ఉపసర్పంచ్ గవ్వ వీరారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దొంగల తిరుపతిరెడ్డి, చిగురు వెంకట్‌రెడ్డి, చింతలపల్లి తిరుపతిరెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు బద్దం కొండల్ రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పెరుగు నరేందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, బద్దం గణేశ్‌రెడ్డి, గంగాడి జనార్ధన్ రెడ్డి, దొంగల తిరుపతిరెడ్డి, అన్నాడి రాజిరెడ్డి, తదితరులు మండల వ్యాప్తంగా సుమారు 300 మంది రెడ్డి నాయకులు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామ చేసారు. ఎన్నికల వేళ రెడ్డి నాయకులు ఇలా చేయడంతో బీఆర్‌ఎస్‌కు బిగ్‌షాక్ అని చెప్పొచ్చు. రాజీనామ చేసిన రెడ్డి నాయకులను బుజ్జగిస్తారో లేదో చూడాలి. లేదంటే కాంగ్రెస్, బీజేపీలో చేరుతారా చూడాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

## అక్రమంగా దాబా కూల్చివేత

### విలపించిన బాధితులు

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 08, మనం న్యూస్ః సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని హైవేపై నిర్మించుకున్న దాబాను అధికారులు ఎలాంటి సమాచారం, నోటీస్ ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేశారంటూ దాబా యజమాని రమణకాంత్, రాజు ఆరోపించారు. ఆదివారం తెల్లవారుజామున అధికారులు జేసిబిలు తీసుకువచ్చి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే లక్షల రూపాయలతో నిర్మించుకున్న దాబాను కూల్చివేశారన్నారు. అధికారులు దీనిపై పూర్తి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.







## జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక

మిరుదొడ్డి, అక్టోబర్ 08, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ముక్కపల్లి నవీన్, ఉపాధ్యక్షులు మహేష్, తరుణ్, నర్సింలు, ప్రధాన కార్యదర్శులుగా కనకరాజు, శివకృష్ణ, ప్రశాంత్, కార్యదర్శులుగా మహేష్, ప్రవీణ్, హరికృష్ణ, కోశాధికారిగా పర్శరామ్, సహాయ కార్యదర్శులుగా మహేష్, కుమార్, అనిల్, కనకరాజు, సలహాదారులుగా స్వామి, యాదగిరి, పర్శరాములు, సాంస్కృతిక కార్యదర్శిగా రామచంద్రం, మండపరక్ష కార్యదర్శిగా ఆంజనేయులు, నిఖిల్ తదితరులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసారి జరిగే అమ్మవారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.



# దివ్యాంగులకు అండగా ఎంపి

## -ఎంపి ప్రభాకర్‌రెడ్డి కృషితో దివ్యాంగులకు స్కూటీల పంపిణీ -సర్పంచ్ అయ్యగారి నర్సింలు

దౌల్తాబాద్, అక్టోబర్ 08, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గంలోని దివ్యాంగులకు అండగా తానున్నానని ఎల్లప్పుడూ దివ్యాంగుల సంక్షేమానికి మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి కృషి చేస్తున్నారని సూరంపల్లి గ్రామ సర్పంచ్ అయ్యగారి నర్సింలు అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామానికి చెందిన సింగోజి యాదగిరి, బుచ్చిరాజులకు ఎంపి ప్రభాకర్‌రెడ్డి సొంత నిధులతో కేటాయించిన స్కూటీలను ఆదివారం రోజున వారు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దివ్యాంగులను ఎప్పుడూ ఎవ్వరు కూడా చిన్నచూపు చూడరాదని, వారి పట్ల ప్రతి ఒక్కరు మానవత్వం కలిగి ఉండాలన్నారు. దివ్యాంగులు తమ వైకల్యాన్ని చూసుకొని అధైర్యపడవద్దని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, వారికి అండగా ఎంపి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి హరీష్‌రావు, బిఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో ప్రభాకర్‌రెడ్డిని భారీ



మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పంజాల బాలనర్సాగౌడ్, పీటర్, పోచయ్య, రేణుక, నర్సింలు, శ్యామల శ్రీను, భాగ్యమ్మ బిక్షపతి, రైతు కమిటీ అధ్యక్షులు చంద్రారెడ్డి, గంగాధర్ రవి, మాజీ ఎంపిటిసి సత్యం, కో ఆప్షన్ మెంబర్ యాదగిరి, అనిల్, బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద వధువు వివాహానికి శ్రీనన్న చేయూత



దౌల్తాబాద్, అక్టోబర్ 08, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన దూదేకుల హమీద్ కూతురు సానియా బేగం వివాహానికి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అండగా నిలిచారు. ఆర్థికంగా వెనుకబడిన హమీద్ తన కూతురు వివాహం చేయడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి వెంటనే రూ. 5 వేల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, ఎస్సీ సెల్‌మండల అధ్యక్షులు బండారు లాలు, దొమ్మాట క్లస్టర్ ఇంచార్జ్ అన్నారెడ్డిగారి సంపత్‌రెడ్డిలు రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. వారి వెంట నాయకులు భద్రయ్య, మల్లారెడ్డి, పంజా రమేష్, ఖాసీం ఇమ్రాన్ ఉన్నారు. అదేవిధంగా కో ఆప్షన్ కలీమొద్దీన్ ఆధ్వర్యంలో గజ్వేల్ ఏఎంసి డైరెక్టర్ మతిన్ చేయూతనందించారు. ఆయన వెంట కో ఆప్షన్ సభ్యులు హైమద్, హైమద్, ఉమర్ సుల్తానా, రాజు తదితరులు ఉన్నారు.

## ముదిరాజ్ కులస్తులకు రాజకీయ వాటా అందించాలి




మిరుదొడ్డి, అక్టోబర్ 08, మనం న్యూస్ః ముదిరాజ్ కులస్తులకు ఇవ్వాల్సిన వాటా కులస్తులకు ఇవ్వాలని ముదిరాజ్ మండల ముదిరాజ్ కులస్తులు డిమాండ్ చేశారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో ఆత్మగౌరవ సభకు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపిల అభ్యర్థుల జాబితాలో అవకాశాలు కల్పించాలన్నారు. ఇప్పటికే డిమాండ్‌ల పరిషాకరాల కోసం జిల్లా హెడ్ క్వార్టర్లలో సమావేశాలు నిర్వహించి ఆదివారం హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఆత్మగౌరవ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని పార్టీల నాయకులు బిసిలను తక్కువ చూపు చూడడం సరికాదన్నారు. ముదిరాజ్ సంఘ ఐక్యవేదిక కార్యాచరణ ప్రకారం తాము నడుచుకుంటామన్నారు. తరలివెళ్లిన వారు చంద్రకుమార్, ప్రశాంత్, కనకరాజు, చంద్రం, నాంపల్లి, ఎల్లయ్య, దేవదాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్యంపై చిన్నచూపు తగదు వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



సిద్దిపేట, అక్టోబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న రాష్ట్రం అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కార్పోరేట్ మెడికల్ మాఫియాతో చేతులు కలిపి ప్రభుత్వాసుపత్రులను నిర్వీర్యం చేస్తున్నాయని పల్లెటూరి ప్రసాద్ ఆరోపించారు. దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టరు అందుబాటులో లేకపోవడంతో నర్సులే డెలివరీ చేయడంతో వారి నిర్లక్ష్యం కారణంగానే నవజాత శిశువు మరణానికి కారణమైన వైద్య సిబ్బందిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నో ఆశలతో రామాయంపేట మండలం కోనాపూర్ నుండి వచ్చిన నవనీత ప్రసవ సమయంలో సిబ్బంది నిర్లక్ష్యంతోనే నవజాత శిశువు మరణించిందన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల పరిహారం చెల్లించాలని, ఆసుపత్రిని నిరంతర పర్యవేక్షణకు ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపిలు తమ రాజకీయాలు పక్కనపెట్టి బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.

## జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికైన నందిని



పాపన్నపేట, అక్టోబర్ 08, మనం న్యూస్ః జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలో జెడ్పిహెచ్ఎస్ నాగ్సాన్‌పల్లి విద్యార్థిని నందిని ఈనెల 9 నుండి 11 వరకు న్యూ ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ మనక్ ప్రదర్శనలో పాల్గొననున్నట్లు డిఈఓ రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి నెలలో నిర్మల్ పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో నందిని ప్రదర్శించిన అడ్జస్టబుల్ గ్యాస్ స్టవ్ ఫ్లాట్ ఫారం ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైందని, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగిందని వారు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు గుర్తింపు తేవాలని జిలాల కలెక్టర్ రాజర్షి షా ఆకాంక్షించారు.

## యువతకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు భరోసా

### ఉచిత లెర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీ



దౌల్తాబాద్, అక్టోబర్ 08, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ యువతకు అండగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు నిలుస్తున్నారని బీజేపి నాయకులు అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో యువతీ యువకులకు ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్‌ను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం బీజేపి సీనియర్ నాయకులు సూరంపల్లి శక్తి కేంద్రం ఇంచార్జ్ ముత్యాల శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, ప్రజలకు ఉపయోగపడే ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఎమ్మెల్యే ముందుంటారన్నారు. ఎంతో మంది యువతీ యువకులు ఆర్థిక స్థోమత కారణంగా డ్రైవింగ్ లైసెన్స్ పొందలేకపోవడంతో వారి గురించి ఆలోచించి దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాధ్యక్షులు కెమ్మసారి మల్లేశం, మండల సోషల్ మీడియా కన్వీనర్ బండి రాజు, బీజేవైయం ఉపాధ్యక్షులు జంగపల్లి నవీన్, ఉపాధ్యక్షులు తోడంగి రాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం



మిరుదొడ్డి, అక్టోబర్ 08, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొమురయ్య కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు సిద్ధి భూపతి గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనారోగ్యంతో మృతి చెందిన కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, మల్లేశం, లక్ష్మణ్, శరయ్య, రాంరెడ్డి, నారాయణరెడ్డి, శంకర్, అరుణ్‌కుమార్, ఆంజనేయులు, మహేష్, చంద్రారెడ్డి, రవి, కనకయ్య తదితరులు ఉన్నారు.

# ఓ వైపు సంపాదన... మరో వైపు చదువు



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 08, మనం న్యూస్‌: నేటి యువత చదువుకుంటూనే సంపాదించడానికి, సంపాదిస్తూనే చదువుకోవడానికి ఎన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయని సిద్దిపేట ఏఎంసి ఛైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి అన్నారు. మంత్రి హరీష్‌రావు కృషితో సిద్దిపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఎంఎస్ఎన్ ల్యాబ్ వారి సౌజన్యంతో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతీ యువకుల కోసం ఎన్నో ఏళ్లుగా అనేక జాబమేళాలు నిర్వహిస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలను మంత్రి హరీష్‌రావు అందిస్తున్నారన్నారు. ఇటీవల సిద్దిపేటలో ఐటి టవర్ ఏర్పాటు చేసి 700 మందికి ఉద్యోగాలు ఇచ్చారని, ఇది నరంతర ప్రక్రియ అన్నారు. నేడు ఎంఎస్ఎన్ ల్యాబ్ వారు ఏర్పాటు చేసిన జాబ్‌మేళాకు యువత నుండి అద్భుతమైన

**-మంత్రి హరీష్‌రావు చొరవతో సిద్దిపేటలో జాబ్‌మేళా**

**-మార్కెట్ కమిటీ ఛైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి**

స్పందన లభించిందని, ఇంటర్మీడియట్‌తోనే ఉపాధి అవకాశాలు పొందే మంచి ఉద్యోగమని, సంపాదిస్తూనే ఉద్యోగం చేసుకునే గొప్ప అవకాశం ఎంఎస్ఎన్ ల్యాబ్ వారు కల్పించారన్నారు. నేటి జాబ్ మేళాలో 200 మంది పాల్గొనగా 38 మంది ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు శ్యామ్ యాదవ్, అంజిరెడ్డి, ఎంఎస్ఎన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సహకారంతో దోబి ఘాట్ నిర్మాణ పనులు ప్రారంభం



జిన్నారం, అక్టోబర్ 08, మనం న్యూస్‌: జిన్నారం మండలంలోని ఊట్ల గ్రామంలో దోబి ఘాట్ నిర్మాణ పనులను గ్రామ రజక సంఘం సభ్యులతో కలిసి గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. గతంలో రజకులకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సహకారంతో దోబిఘాట్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ కొరివి ఆంజనేయులు తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేసి దోబిఘాట్‌ను వినియోగంలోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, వైస్ ఎంపిపి గంగు రమేష్, ఉప సర్పంచ్ రవిందర్, తెరాస గ్రామ పార్టీ అధ్యక్షులు కప్పెర మహేష్, మాజీ సర్పంచ్లు జింకల శివరాజ్, వెంకట్రామ్‌రెడ్డి, గోవిందరాజు, జహంగీర్ రెడ్డి, నంద కుమార్, వార్డు సభ్యులు సురేష్,మహేష్, శ్రీకాంత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల ఐక్యత వర్ధిల్లాలి

## సుంకరబోయిన మహేష్ ముదిరాజ్

జిన్నారం, అక్టోబర్ 08, మనం న్యూస్‌: ముదిరాజ్‌ల ఐక్యత వర్ధిల్లాలంటూ జిన్నారం గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు నినాదాలు చేశారు. సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు





మాచ్యశాఖ అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు బోగురు బాలేష్, కర్రె నాగరాజు, పూజారి శ్రీను, బోగురు సత్యానారాయణ, ప్రశాంత్, నర్సింలు ముఖ్యపాత్ర పోషించగా వీరి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా సుంకరబోయిన మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 70 లక్షల పై చిలుకు అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులను బిసి డి నుండి బిసి ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే ముదిరాజ్ కులస్తులకు మత్స్యశాఖ సభ్యులకు న్యాయపరంగా రావాల్సిన హక్కుల సాధన కోసం నేడు ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ముదిరాజ్‌ల ఐక్యతతో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పాపన్నపేటలో ఉచిత వైద్య శిబిరం



పాపన్నపేట, అక్టోబర్ 08, మనం న్యూస్‌: సర్వేంద్రియానాం నయనం ప్రదానం అని భావించే పాపన్నపేట గ్రామానికి చెందిన సామాజిక తెలంగాణ దినపత్రిక విలేకరి వంజరి ఉదయ్ కుమార్ హైదరాబాద్ కొంపల్లి సురేఖ ఆసుపత్రి ఆధ్వర్యంలో పాపన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన రోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు అవసరమైన వారికి కంటి అద్దాలు అందించారు. అంతేకాకుండా బిపి, షుగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత మందులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 150 మంది పాల్గొని ఉచిత మందులు పొందినట్లు డాక్టర్లు తెలిపారు. గ్రామస్తులు ఆసుపత్రి యాజమాన్యం వంజరి ఉదయ్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. పూజ, యాజమాన్య సిబ్బంది,మేనే జర్ అగ్నిస్, ప్రభాకర్, జ్యోత్స్న, అనిల్, శిరీష, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు తరలిన పాపన్నపేట ముదిరాజ్ సోదరులు



పాపన్నపేట, అక్టోబర్ 08, మనం న్యూస్‌: ముదిరాజ్ హక్కులను పోరాడి సాధించుకోవడం, అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ జనాభా ఆధారంగా చట్ట సభల్లో స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు పాపన్నపేట మండలం నుండి సుమారు 70 వాహనాల్లో వేయికి పైగా ముదిరాజ్ సోదరులు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లను విస్మరిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. సభకు తరలివెళ్లిన వారిలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు నీరుడి సత్యం ముదిరాజ్, సిద్ధిరాములు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# టికెట్ ఎవరికిచ్చినా గెలిపించుకుంటాం: మెదక్ బీజేపి నేతలు



పాపన్నపేట, అక్టోబర్ 08, మనం న్యూస్‌: బీజేపి పార్టీ బి ఫారమ్ ఎవరికి ఇచ్చినా కలిసికట్టుగా పని చేసి గెలిపించుకుంటామని మెదక్ బీజేపి నేతలు వెల్లడించారు. ఆదివారం పాపన్నపేట మండల పరిధిలోని శ్రీ ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి బీజేపి మెదక్ నియోజకవర్గం, నర్సాపూర్ నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యే టికెట్లు ఆశిస్తున్న అభ్యర్థులు, మెదక్ జిల్లా బీజేపి కమిటీ, జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విచ్చేశారు. ఎన్నికల ప్రవాసి ఇంచార్జ్‌గా కర్ణాటక రాష్ట్రం నుండి నియమించబడ్డ ఈశ్వర్‌సింగ్ ఠాకూర్ సమక్షంలో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులందరూ పార్టీ బి ఫారమ్ ఎవరికి ఇచ్చినా అభ్యర్థులంతా సంపూర్ణ సహాయ సహకారాలు అందించి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. వనదుర్గామాతను దర్శించుకొని ఆలయప ్రాంగం నుండి ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఈ సందర్భంగా ప్రవాస్ ఇంచార్జ్ ఈశ్వర్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ ఈసారి తెలంగాణలో బీజేపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయపల్లి గోపలి, నందు జనార్ధన్‌రెడ్డి, కరణం పరణీత, తాళ్లపల్లి రాజశేఖర్, వాల్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నల్లాల విజయ్, సంఘసాని సురేష్, నర్సాపూర్ మున్సిపల్ ఛైర్మన్ మురళి యాదవ్, రఘువీరారెడ్డి, నిజాంపేట జెడ్పిటిసి పంజా విజయ్‌కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.